# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్  సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ)  పేజీలు : 12  బుధవారం 23 అక్టోబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## వాట్సప్ ద్వారానే సర్టిఫికెట్లు



ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. "విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా. మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా. ఇచ్చిన హామీ మేరకు వాట్సప్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్లైన్లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు.మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని 1 జన్పట్లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్, నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

## " నీకో దండం... నీ పార్టీకో దండం"



ప్రజా గొంతుక డెస్క్ జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీజీవన్రెడ్డి ధర్నా విరమించారు. ఆయన పార్టీ నేత గంగారెడ్డి హత్యను నిరసిస్తూ ధర్నా చేపట్టారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వటంతో జీవన్ రెడ్డి వెనక్కి తగ్గారు.క్రమంలో సొంత ప్రభుత్వంపైనే జీవన్రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విప్ అడ్లూరి లక్ష్మణ్ఞ జీవన్ రెడ్డి సీరియస్ అయ్యారు. " నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ లక్ష్మణ్ఞ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం.. జీవన్ రెడ్డికి సీసీసీ చీఫ్ మహేష్కుమార్ గౌడ్ ఫోన్ చేయగా.. "నేను పార్టీలో ఉండలేను. నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారు" అని ఫోన్ మాట్లాడుతుండగానే ఫోన్ కట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదు. ఫిరాయింపులు ప్రోత్సహించొద్దని నాటి రాజీవ్ గాంధీ నుంచి నేటి రాహుల్ గాంధీ వరకు కోరుకున్నారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ దాన్ని విస్మరించింది. కేసీఆర్ ఏదైతే చేశాడో.. అదే ఇవాళ కాంగ్రెస్ నాయకులుఆచరిస్తున్నారు. రాహుల్ గాంధీ మన నాయకుడనే విషయాన్నిమర్చిపోతున్నట్టున్నారు. కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నైరాశ్యంలో ఉన్నాయి. నేనెవ్వరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేను. నా ఆవేదన వ్యక్తం చేస్తున్నాను" అని జీవన్రెడ్డి అన్నారు.అంతకు ముందు గంగారెడ్డి హత్యపై కాంగ్రెస్ నేతలు జగిత్యాల- ధర్మపురి రహదారిపై నిరసన చేపట్టారు. రోడ్డుపై సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ బైఠాయించిన నిరసన తెలిపారు. జగిత్యాలలో 2 గంటలుగా జీవన్రెడ్డి రోడ్డుపైనే బైఠాయించారు.

## ధరణి నిర్వహణ ఎన్ఐసీకి

ప్రజా గొంతుక డెస్క్ ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.గత ప్రభుత్వం తీసువచ్చిన ధరణి పోర్టల్లో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను ఎన్ఐసీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ధరణి బాధ్యతలు నిర్వహిస్తున్న టెరాసిస్ ప్రైవేటు సంస్థను కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ కి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది మేరకు ఎన్ఐసీతో కీలక ఒప్పందం చేసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూడేళ్ల పాటు ధరణి నిర్వహణ బాధ్యతలు నిర్వహించనుంది ఎన్ఐసీ. ఎన్ఐసీ పనితీరు బాగుంటే మరో రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను పొడిగించనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ తెలిపింది.టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్గా ఉండేలా నూతన ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది.

## బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదు



ప్రజా గొంతుక డెస్క్ పార్లమెంట్లో బీఆర్ఎస్కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ.49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వయనాడ్‌కుసీఎంరేవంత్ రెడ్డి



ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లనున్నారు బుధవారం కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ నామినేషన్ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. వయనాడ్ నుంచి ఎంపీగా ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాగా, వయనాడ్ ఉప ఎన్నిక గెలుపు కాంగ్రెస్కు ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గాంధీ కుటుంబానికి చెందిన ప్రియాంక తొలిసారిగా ఎన్నికల బరిలో నిలవడంతో ఆమె గెలుపు కోసం హైకమాండ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. గత లోక్సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్తో పాటు రాయ్ బరేలీ స్థానం నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లో గెలిచారు. దీంతో రాయ్ బరేలీ నుంచి ఎంపీగా కొనసాగుతూ వయనాడ్ స్థానానికి రాజీనామా చేసేశారు. ఈ నేపథ్యంలో అక్కడ బై ఎలక్షన్ అనివార్యమైంది.గాంధీ కుటుంబాన్ని రాయ్ బరేలి, అమేథీ తర్వాత వయనాడ్ నియోజకవర్గం అక్కున చేర్చుకుంది. 2019లో కాంగ్రెస్ కంచుకోట అమేథీలో రాహుల్ గాంధీ ఓడిపోవడంతో.. వయనాడ్లో మాత్రం అఖండ విజయాన్ని ఇక్కడి ప్రజలు అందించింది. 2024 లోకసభ ఎన్నికల్లోనూ అక్కడి ప్రజలు రాహుల్ గాంధీని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించారు. దీంతో గాంధీ కుటుంబానికే చెందిన ప్రియాంకను ఇక్కడ ఎన్నికల బరిలోకి దించారు. వయనాడ్లో యూడీఎఫ్ తరఫున కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రియాంక గాంధీ ఈ నెల రేపు (అక్టోబర్ 23న) నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ సోమవారం అధికారికంగా వెల్లించింది. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నేతలతో పాటు కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు కూడా హాజరవుతారని వెల్లడించారు.

## బిఎస్ఎన్ఎల్ కొత్త లోగో

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త చెప్పింది. త్వరలో 5జీ సేవలను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా కొత్త లోగోను అవిష్కరించింది. దీంతో పాటు మంగళవారం ( అక్టోబర్ 22) బీఎస్ఎన్ఎల్ ఏడు కొత్త ఫీచర్లను ప్రారంభించింది. బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే దేశంలో ఎంపిక చేసిన సర్కిళ్లలో 4జీ సేవలను అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త చెప్పింది. త్వరలో 5జీ సేవలను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా కొత్త లోగోను అవిష్కరించింది. దీంతో పాటు మంగళవారం ( అక్టోబర్ 22) బీఎస్ఎన్ఎల్ ఏడు కొత్త ఫీచర్లను ప్రారంభించింది. బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే దేశంలో ఎంపిక చేసిన సర్కిళ్లలో 4జీ సేవలను అందిస్తోంది. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు అనేక కొత్త కొత్త ఫీచర్లను అందించబోతుంది. ఇందులో భాగంగా అన్ వాంటెడ్ కాల్స్, మెసేజ్ లను అరికట్టేందుకు స్పామ్ ఫ్రీ నెట్ వర్క్ న్ను తీసుకొచ్చింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పామ్-ఫ్రీ నెట్వర్క్, వై-ఫై రోమింగ్ మరియు డైరెక్ట్- టు-డివైస్ కనెక్టివిటీతో సహా ఏడు కొత్త బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రారంభించారు.దీంతో పాటు బీఎస్ఎన్ఎల్ 500కి పైగా లైవ్ ఛానెల్స్, పేటీవీ ఆప్షన్లతో కొత్తగా ఫైబర్ టీవీ సర్వీస్ను ప్రకటించింది. ఇది ఫైబర్ ఇంటర్నెట్ సబ్ స్క్రైబర్లందరికీ అదనపు ఖర్చు లేకుండా అందిస్తోంది. అంతేకాదు కొత్త సిమ్ కార్డులను కొనుగోలు చేసేందుకు ఆటోమేటెడ్ కియోస్క్ లను పరిచయం చేస్తుంది. అంతేకాకుండా దేశంలో మొట్టమొదటి డైరెక్ట్ టు డివైజ్ (%ణ2ణ%) కనెక్టివిటీ సొల్యూషన్ ను ప్రారంభించింది. ఇది శాటిలైట్, మొబైల్ నెట్ వర్క్ లను కలుపుతుంది. ఈ కొత్త సర్వీస్ అత్యవసర పరిస్థితుల్లో, మారుమూల ప్రాంతాల్లో కీలకంగా మారనుంది. సాధారణ కనెక్టివిటీ లేని ప్రదేశాల్లో కూడా డిజిటల్ పేమెంట్స్ చేయొచ్చు.

## సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపం

ప్రజా గొంతుక డెస్క్ మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ గురుకులానికి చెందిన నలుగురు విద్యార్థినులు విద్యుదాఘాతానికి గురవ్వడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు స్పందించారు. విద్యార్థినులు కరెంట్ షాక్ తగిలి గాయపడటం దురదృష్టకరమని అన్నారు.సిబ్బంది నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని.. ప్రభుత్వ పట్టింపు లేనితనం పిల్లల ప్రాణాల మీదకు తీసుకొస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యంఅందించాలన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో పాము కాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజన్ కేసులు సర్వసాధారణమయ్యాయని హరీశ్రావు అన్నారు. ఇప్పుడు ఆ జాబితాలో కరెంట్ షాకులు చేరాయని మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని అన్నారు. గాడి తప్పిన గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర




## ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు.బచ్చన్నపేట మండలం, చిన్నారామచర్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం కొత్తపల్లి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ ఏ-గ్రేడ్ రకానికి రూ. 2320, బి-గ్రేడ్ రకానికి రూ. 2300 సన్న వడ్లకు 2800 మద్దతు ధరగా నిర్ణయించారు. ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ



అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నిటి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పిన్నిటి బాపురెడ్డి కావ్య శ్రీ రెడ్డి, ఏడుమల రాంరెడ్డి, మల్గా సిద్దులు, నూనెముంతలా బాబు, మహిళ అధ్యక్షురాలు గుల్లపెల్లి ఊర్మిళ, గుండా నర్సిములు, పూర్మ రాంరెడ్డి, కుండీ సిద్దులు, కుండి శ్రీను,ఎండీ అన్వార్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి, కసాల కరుణాకర్, పిన్నింటి కనకసేనరెడ్డి, నిమ్మ నరేందర్ రెడ్డి, ఎస్ టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మానుపాటి నర్సిములు, మాజీ ఎంపీటీసీ అల్వల రాధా ఎల్లయ్య, ఎండీ మసూద్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, నీల రమేష్ మండల యూత్ ఎద్దు హరీష్, దాచేపల్లి రాజయ్య, గార్లపాటి మహిపాల్, మేకల ఉపేందర్రెడ్డి, తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ ఉప అధ్యక్షులు బెజగాం నరేష్, యూత్ అధ్యక్షులు రామగళ్ల సంతోష్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ , చింతల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో దారుణాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

### జనసేన పార్టీ సేవలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్..



ప్రజా గొంతుక అక్టోబర్ 22 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో దారుణాలకు వడిగడుతున్న పట్టించుకోకుండా అధికారులు మాకేమీ ఎరగనట్టుగా ఉన్నారు 9 నెల గర్భవతిని ఆపరేషన్ థియేటర్లో ఏదో ఇంజక్షన్ ఇవ్వడంతో కడుపు ఉబ్బి కోమలో వెళ్లిపోవడం జరిగింది అక్కడున్న సిబ్బందిలు డాక్టర్లు గర్భవతితో ఉన్న ఇందుకు విడిచిపెట్టి వెళ్లిపోవడం జరిగింది కుటుంబ సభ్యులు వెంటనే ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లి డెలివరీ చేయించగా ప్రైవేట్ హాస్పిటల్ డాక్టరు ఈ బేబీకి తల్లికి చాలా సీరియస్ ఉంది చెప్పడంతో వెంటనే హైదరాబాద్ పారమిత హాస్పిటల్ కు తీసుకువెళ్లారు ఇప్పటికీ 45 రోజులు గడుస్తున్నా 10 లక్షలు ఖర్చయినా బేబీ ఇంకా కోమలోనే ఉంది ఇట్టి ఇంజక్షన్ ఇచ్చిన డాక్టర్ మరియు నిర్లక్ష్యం వహించినటువంటి సిబ్బందులు కఠిన చర్యలు తీసుకోవాలని సూపర్డెంట్ మంగుతా నాయక్ వినతి పత్రం ఇచ్చి వారం రోజులు గడుస్తున్న పట్టించుకోకుండా ఉండడం బాధాకరం వెంటనే ఈ విషయాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు చందు నాయక్ తెలియజేయడంతో తన టీం సభ్యులతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని సూపర్డెంట్ ఇన్చార్జ్ మంగుతా నాయక్ అడగడంతో తన ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం పోలీస్ అధికారులకు ఫోన్ చేసి బెదిరించడం ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పడంతో ఉద్రిక్తం ఏర్పడింది వెంకటయ్య బీసీ సంఘం నాయకులు మరియు అన్ని కుల సంఘ నాయకులు రావడంతో రెండు రోజులు గడువు ఇవ్వమని ఎంక్వయిరీ చేస్తా అని చెప్పడంతో సర్దుకోవడం జరిగింది ఇట్టి విషయాన్ని కొర్ర సుధాకర్ వైఫ్ ఆఫ్ ఇందుకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరారు ఇట్టి విషయాన్ని డాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే మాత్రం రాస్తారోకలు ధర్నాలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. జనసేన పార్టీ నాయకులు మంగు నాయక్ శ్రీను నాయక్ బీసీ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభు ఏసు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు లాభాలు తెచ్చిపెట్టే చెట్టే అగార్ వుడ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




రైతులకు లాభాలు తెచ్చిపెట్టే చెట్టు ఫంగస్ కారణంగా సువాసనలు వెదజల్లే కలపనూ,నూనెనూ, మరికొన్ని ఉత్పత్తులను అందిస్తూ రైతులకు లాభాలు తెచ్చిపెట్టే చెట్టే అగార్ వుడ్. ఈ చెట్లకు విదేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. ఈ చెట్లను ఇప్పుడిప్పుడే మన దగ్గరా సాగు చేస్తున్నారు. బంగారం లాంటి ఈ చెట్టు ఒక్కటి ఉన్నా పెంచిన వారికి కాసులు కురిపించేస్తుంది.సువాసనతో కూడిన అగరు బత్తీలను, అత్తరును అగార్ వుడ్తో తయారు చేస్తారు. దీన్ని సింగపూర్, లావోస్, తైవాన్, ఇండోనోసియా, మలేషియా, థాయ్లాండ్ దేశాల్లో ఎక్కువగా పండిస్తారు. అరబ్ దేశాల్లో కలపనూ, దానికి సంబంధించిన ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. అసోం, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో అడుగుపెట్టిన అగార్ వుడ్ ఇటీవల తెలుగు రాష్ట్రాలకూ వచ్చేసింది. సువాసనలు వెదజల్లే కలప వృక్షాలైన శ్రీగంధం, ఎర్రచందనం లాంటిదే ఈ అగార్ వుడ్ కూడా.నాలుగు సంవత్సరాలకే ఆదాయం అయితే శ్రీగంధం, ఎర్ర చందనం చెట్లు ఆదాయం తెచ్చిపెట్టాలంటే దాదాపు పాతిక నుంచి ముప్పై సంవత్సారాలు ఆగాల్సిందే. అదే అగార్ వుడ్ చెట్లను సాగు చేస్తే నాలుగు సంవత్సరాలకే ఆదాయం వస్తుంది. ఒక్కసారి చెట్లను సాగు చేస్తే నలభై సంవత్సారాల పాటు పలు రకాలుగా లాభాలు తెచ్చిపెడుతుంది ఈ అగర్ వుడ్ చెట్టు,కాండానికి రంధ్రాలు చేసి ఫంగస్ను ఎక్కిస్తారు.ఫంగస్ను చెట్టుకు ఎక్కించడం వల్ల కాండం లోపల రెజిన్ లాంటి పదార్థం విడుదలవుతుంది. అది కాండంతో కలిసిపోయి, కొన్ని రకాల రసాయనాలను విడుదల చేయడంతో అగార్ వుడ్ కలప సుగంధ భరితమవుతుంది. కాండంలోపల సువాసన వెదజల్లే కలప లేయర్ నల్లగానూ, ముదురు ఎరుపు రంగులోనూ ఉంటుంది. ఘాటైన సువాసనతో కూడిన ఆ భాగం రైతులకు భారీగానే లాభం చేకూర్చుతుంది.

# కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 15.50 లక్షల రోడ్డు పనులు ప్రారంభం

### కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని కైసర్ నగర్ లో రోడ్లు అద్వాన్నంగా ఉండడంతో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో....ఈ విషయాన్ని కైసర్ నగర్ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి... ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 15.50 లక్షలు మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 15.50 లక్షలు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ... రోడ్లను పరిశీలించడానికి విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్ స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేశారని కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే... ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శించారు. బస్తీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ తౌసీఫ్, జమీల్ పాషా, జబ్బార్, రాములు, దావూద్, సలీం, రంగయ్య, ఫయాజ్, హబీబ్, భవాని, శ్రీనివాస్, రసూల్, ఖాజా భాయ్, మున్నా, ముక్తార్, అక్రమ్, అలీం, మహబూబ్, బుచ్చిరెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న బడుగు లక్ష్మయ్య



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా వారిని శాల్వాతో సన్మానించి పూలమాలలు వేసి కేక్ కట్ చేపియడం జరిగింది. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు గుమ్మడి అంజిరెడ్డి పోలోస్ గోవిందా చారి ఆట వెంకటేశం గోషిక పాండు కృష్ణ తేజ సంజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## విద్యార్థులకు నోట్ బుక్ లు, బ్యాగులు అందజేత.

### శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రమైన రత్నాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాట్స్, పెన్నులు, పలుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ ( చిన్న యాదవ్), మహేష్, సాయి, భాను, పవన్, మింటు, రోహిత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు ధన్యవాదాలు తెలిపిన గౌడ సంఘం



ప్రజా గొంతు న్యూస్ /చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ గౌడ సంఘం విజ్ఞప్తి మేరకు చౌటుప్పల్ పురపాలక చైర్మన్ రాజు ని మా కంతమహేశ్వర స్వామి వారిగుడి చుట్టూ సీసీ నిర్మాణం చేయాలని గౌడ సోదరులం అందరం కలిసిఅడిగిన వెంటనే కాదు అనకుండా చేస్తానని మాట ఇచ్చి అతి త్వరగా మీ సిసి రోడ్డును పూర్తి చేస్తానని శంకుస్థాపన చేసిన చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈరోజు వారు మా యొక్క సీసీ రోడ్డును పూర్తి చేసి మాకు గుడి అభివృద్ధిలో ముందుకు నడిపారు. వారికి గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాముశ్రీశ్రీశ్రీ సురబాంబ కంతమహేశ్వర స్వామి దేవాలయము గుడి చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం మంగళ వారం మున్సిపల్ చైర్పర్సన్ ఎన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సిసి రోడ్ వేయడం జరిగింది. చౌటుప్పల్ గౌడ సంఘం వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ సందగలళ విజయ సతీష్ గౌడ్.ఎండి బాబా షరీఫ్ కోయడి సైదులు గౌరవ అధ్యక్షులు భతుల లక్ష్మయ్య గౌడ్ అధ్యక్షులు చింతకింది అంజయ్య గౌడ్ ఉపాధ్యక్షులు చెవగొని వెంకటేష్ గౌడ్ ఊడుగు శ్రీనివాస్ గౌడ్ తూర్పునూరి వెంకటేష్ గౌడ్ ఉషాకాగుల రమేష్ గౌడ్ మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ ఊడుగుమల్లేష్ గౌడ్ పాలకుల స్వామి గౌడ్ ఊడుగు ఇస్తారు గౌడు వర్కాల రవి గౌడ్ బొంగు రమేష్ గౌడ్ తూర్పునూరు బాబుగౌడ్ ఉషాకాగుల శ్రీశైలం గౌడ్ మారుపాకల సైదులు గౌడ్ కాసుల వెంకటేష్ గౌడ్ రాజపేట అశోక్ గౌడ్ ఉషా కాగుల.నాగరాజు గౌడ్ వర్కాల పాండు గౌడ్ 13. తేదీ నుండి ప్రారంభం కానుంది.11వ నెల నవంబర్ 2024. తేదీ.14 తారీకు15 తారీకు 16వ తారీకు బోనాల మహోత్సవ కార్యక్రమం జరుగుతుంది శ్రీ శ్రీ సురబాంబ కంతమహేశ్వర స్వామి బోనాలు కార్యక్రమానికి భారీ ఉంటుంది కావున అందరూ కలిసి రాగలరు

# కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ని కలిసిన రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్రీజనల్ రింగ్ రోడ్డు వల్ల భూములు కోల్పోతున్న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు, భువనగిరి నియోజకవర్గం లోని రాయగిరి ప్రజలు, గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ని హైదరాబాదులోని తన నివాసంలో కలిశారు.ఈ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్నామని ప్రభుత్వంతో మాట్లాడి అలైన్మెంట్ మార్పించాలని లేదా బహిరంగ మార్కెట్ విలువ ద్వారా పరిహారమైన చెల్లించాలని రాజగోపాల్ రెడ్డి ని కోరారు.రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం ఔటర్ రింగ్ రోడ్డు నుండి 40 కిలోమీటర్ల మేర తీసుకున్నారని, ఉత్తరభాగానికి వచ్చేసరికి ఔటర్ రింగ్ రోడ్డు నుండి 28 కిలోమీటర్ల దూరం మాత్రమే తీసుకున్నారని శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు.కాగా ఉత్తరభాగం దక్షిణ భాగం జంక్షన్ చౌటుప్పల్ వద్ద వస్తున్న నేపథ్యంలో భూములు ఎక్కువగా కోల్పోవాల్సి వస్తుందని వీలైతే అలైన్ మెంట్ లో మార్పులు తీసుకురావాలని, అది సాధ్యం కానీ ఎడల భూములు కోల్పోతున్న మాకు ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎంత ధర అయితే ఉందో అంత ధర చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి చర్చించాలని వేడుకున్నారు.ఈ సమస్య తన దృష్టిలో ఉందని త్వరితగతిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను చర్చిస్తానని రీజినల్ రింగ్ రోడ్డు బాధితులకు హామీ ఇచ్చారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



ప్రజా గొంతుక డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

నియోజకవర్గం పిఏ పల్లి మండలంలోని అంగడిపేట %ఇ% రోడ్డు వద్ద పి ఏ సి ఎస్ చైర్మన్ తెర మణిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే పి ఏ సి ఎస్ చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వరి క్వింటాకు 2320 రూపాయల కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నీ, కొనుగోలు కేంద్రాలు రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,దేవరకొండ మర్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ తెర మణిపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి,మాజి ఎంపీపీ తెర సత్యనారాయణ రెడ్డి,కసిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోద్య నాయక్,ముచ్చర్ల కొండల్ యాదవ్,సత్యం యాదవ్,మాజి ఎంపీటీసి నారాయణ నాయక్,చంద్ర రెడ్డి,లాలు నాయక్,మజి సర్పంచ్ అంజయ్య, రుక్మ రెడ్డి, శంకర్ నాయక్,రవి నాయక్, యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు,రైతులు,వెంకటయ్య సుభాష్ నాయక్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు పాలనాదక్షకుడు...!? ఎవరు పాలనా భక్షకుడు...!?

## రేవంత్ వర్సెస్ కేసీఆర్ ఒక విశ్లేషణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



స్వేచ్ఛకు ప్రాణం పోసి, ప్రశ్నించే తత్వానికి జీవం పోసి, ప్రతిపక్షం దుర్మార్గమైన విషం చిమ్ముతున్నా సంయమనంతో ఓపిక పట్టి పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి మధ్య తేడా ఏమిటి?వీరిద్దరిలో ఎవరు నిజమైన పాలనా దక్షకుడు... ఎవరు పాలనా భక్షకుడు! ఒకళ్లు పదేళ్లు పాలించారు... ఇంకొకరు పది నెలల నుండి పాలిస్తున్నారు. పాలనా కాలాన్ని పరిగణనలోకి తీసుకుని ఇద్దరి పాలనపై ఇప్పుడే విశ్లేషణ చేయలేం. కానీ, ఒకే అంశంపై ఈ ఇద్దరు నాయకులు తీసుకున్న నిర్ణయం... ఆ నిర్ణయాన్ని అమలు చేసిన తీరు పై విశ్లేషణ చేయడం సముచితంగా ఉంటుంది. ఈ ఇద్దరి పాలనలో ఇప్పటి వరకు కామన్ గా ఉన్న అంశం గ్రూప్ -1 పరీక్షలు, ఉద్యోగ నియామకాలు.

తెలంగాణ వస్తే ఏమొస్తుందిరా...!? ఉద్యమ సమయంలో ఎవరైనా ఈ ప్రశ్న వేస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయి అని నిద్రలో లేపి అడిగినా చెప్పే స్థాయిలో యువత ఆశలు పెంచుకున్నారు. రాష్ట్రం వచ్చింది, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు. పదేళ్లు అప్రతిహతంగా రాజ్యం ఏలాడు. ఉద్యోగాలు రాలేదు. నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగినా కేసీఆర్ చెలించలేదు.వేయక వేయక ఆయన ముఖ్యమంత్రి అయిన ఎనిమిదేళ్ల తర్వాత 503 పోస్టులతో 2022 లో గ్రూప్ -1 నోటిఫికేషన్ వేశారు. పేపర్ లీక్ తో అది కాస్తా తుస్సు మంది. ఆ తర్వాత మళ్లీ పరీక్ష పెడితే బయో మెట్రిక్ అమలు చేయలేదు... నిబంధనలు పాటించలేదని కోర్టు ఆ పరీక్షలను రద్దు చేసింది. అంతే సంగతులు. వర్సెస్ ఇప్పుడు రేవంత్ రెడ్డి విషయానికి వద్దాం. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గ్రూప్ -1 పరీక్షలకు 563 పోస్టులతో నోటిఫికేషన్ వేశారు. జూన్ 9 ప్రాథమిక పరీక్ష దిగ్విజయంగా, ఒక్కటంటే ఒక్క వివాదం లేకుండా పూర్తి చేశారు. తాజాగా గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు నిన్నటి నుండి ప్రారంభమయ్యాయి. నిన్నటి పరీక్షల నిర్వహణలో ఒక్కటంటే ఒక్క వివాదం లేదు. హైకోర్టు నుండి సుప్రీం కోర్టు వరకు పరీక్షలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ప్రభుత్వం ఎంత పకడ్బందీగా జాగ్రత్తలు తీసుకుంటే... ఇది సాధ్యం!గ్రూప్ -1 విషయంలో కేసీఆర్ చతికిల పడితే... రేవంత్ రెడ్డి సమర్థంగా ముందుకు వెళుతున్నారు. నిరుద్యోగుల ఆశలు తీర్చుతున్నారు.గ్రూప్ -1 విషయంలో కేసీఆర్ హయాంలో జరిగిన దానిని... రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన దానిని పోల్చి చూసుకుంటే ఎవరు పాలనా భక్షకుడు... ఎవరు పాలనా దక్షకుడో ప్రజలకే అర్థమవుతుంది.

ఎలికచ్చెను సాయిబాబా కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం





చేగుంట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22:

మెదక్,కరీంనగర్,నిజామాబాదు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నేడు పిఆర్టీయు టిఎస్ చేగుంట మండల అధ్యక్షులు గజగట్ల నాగరాజు ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి, వడియారం,చేగుంట,ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్,కెజిబివి యందు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిఆర్టీయు టిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామకృష్ణ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు,ప్రభాకర్,దేవయ్య,శ్రీదేవి,హిమబిందుమూరదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పి.డి.ఎస్.యూ 50 వసంతాల సందర్భంగా ఈ సూర్యాపేట పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 60 ఫీట్ నుండి కొత్త బస్ స్టాప్,శంకర్ విలాస్ సెంటర్ గాంధీ పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పి. డి. ఎస్. యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అధ్యక్షతన అర్ధ శతాబ్దోత్సవ సభ గాంధీ పార్కు లో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిధిగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, పి డి. ఎస్ యు మాజీ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పి డి. ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, జిల్లా కార్యదర్శి ఎం. చందర్ రావులు పాల్గొని మాట్లాడుతూ 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించిందని అన్నారు. కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు. పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. విద్యార్థి అంటే కేవలం విద్యార్థి కాదని సమాజం మొత్తం విద్యార్థితో ముడిపడి ఉంటుందన్నారు శ్రీ శ్రీ, చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు. నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. తెలంగాణ సాయుధ గెరిల్లా రైతాంగ పోరాట స్ఫూర్తితో, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో 1972 లో ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి నేతృత్వంలో పి డి ఎస్ యు పురుడుపోసుకొని 74లో జె.సి.ఎస్ ప్రసాద్ నాయకత్వం లో ప్రగతిశీల విద్యార్థి సంస్థగా గా ఆర్భవించి నేటికి 50 వసంతాలు పూర్తి చేసుంటున్న పిడిఎస్ యు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు విద్యార్థి సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సామ్రాజ్యవాద, బడా పెట్టుబడిదారీ, అగ్రకుల బ్రాహ్మణ సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడిందని అన్నారు. అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవ వ్యవస్థ నిర్మాణం కోసం బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నడిపిందని అన్నారు. శాస్త్రియ విద్య సాధనే లక్ష్యం గా విద్యార్థులను కూడా గట్టిందని అన్నారు. దోపిడీ, పీడన అసమానతలు,కులం,మతం లేని సమాజంకై ఉద్యమించినదని అన్నారు. అభివృద్ధి ముసుగులో దోపిడీ పాలకవర్గాలు సాగించినని విధ్వంసకర విధానాలను పి డి ఎస్ యు ఎడగట్టిందని ఈ క్రమంలోనే అనేక మంది జార్జిరెడ్డి, జే.సీ.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి,మారోజు వీరన్న, చేరాలు,వరహాలు, కోలా శంకర్ లాంటి విద్యార్థి నేతలు ఎందరో ప్రాణాలు కోల్పోయార న్నారు. దేశంలో కుల,మత అంతరాలు పోవాలని, దోపిడిలేని సమాజం రావాలని పిడిఎస్ యు పోరాడుతున్నదని అందులో భాగంగానే పిడిఎస్ యు సంస్థ కు 50 ఏండ్లు నిండాయని అందులో భాగంగానే అర్ధ శతాబ్ది ఉత్సావాలను సెప్టెంబర్ 15 నుండి 24 వరకు పిడిఎస్ యు పిలుపునిచ్చిందని అందులో భాగంగా అక్టోబర్ , అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో పెద్దఎత్తున సభలు జరుగుతాయని ఈసభలకు పిడిఎఫ్ యు పూర్వ , ప్రస్తుత విద్యార్థులు, సానుభూతి పరులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ పి.డి.ఎస్.యూ నాయకులు బొడ్డు శంకర్, మాజీ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, వెంకట్ యాదవ్,గుండు వెంకన్న, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఉదయగిరి, డివిజన్ అధ్యక్షులు తడకమళ్ల నాగమల్లు, గండు నగేష్, సామా నర్సిరెడ్డి,బొల్లె వెంకన్న, పి. డి. ఎస్. యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మాజీ పిడిఎస్ యు నాయకులు బండి రవి, దుదిపాల ప్రవీణ్, దేసోజు మధు, వీరబోయిన లింగయ్య, మందడి శ్రీధర్, కేశబోయిన వంశీ, వేణు, రాఖీ తదితరులు పాల్గొన్నారు







# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీచైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ నర్మట//జనగామ జిల్లా నర్మెట మండల కేంద్రంలో పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులను వరి అమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధరావత్ లక్ష్మి, ఆంజనేయులు, ఏపీఎం మాదారపు రవి సీసీలు యాదగిరి కుమారస్వామి కనకరాజు వివో ఏలు, వివిధ గ్రామ సంఘం అధ్యక్షులు హమాలి అధ్యక్షులు,రైతులు పాల్గొనడం జరిగింది.

# యువత సన్మార్గంలో నడవాలి

**అద్భుతమైన బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రైనింగ్ ఒక దిన సెమినార్ లో**

**సూర్యాపేట డిఎస్పీ జి. రవి**

**ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి**

**లైఫ్ ఛాలెంజ్ ఇండియా,ఆంధ్ర , తెలంగాణా కో - ఆర్డినేటర్ రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్**

**సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్**



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: యువత వ్యసనములను వీడి సన్మార్గం లో నడవాలని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు.సూర్యాపేట పట్టణ కేంద్రం నందు ఎల్ -షడ్డాయి (ఐ. పి. సి ) ప్రార్థన మందిరం తాళ్లగడ్డ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో యువత వ్యసనములపై - బైబిల్ ఆధారిత కౌన్సిలింగ్ ట్రయినింగ్ ఒక దిన సెమినార్ "లైఫ్ ఛాలెంజ్ - ఇండియా" ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా సూర్యాపేట డిఎస్పీ పాల్గొని మాట్లాడుతూ యువత ను సన్మార్గం లో నడిపించే ఈ ప్రోగ్రాం ను అభినందిస్తూ, మేము కూడా మా డిపార్ట్మెంట్ ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని, మేము చేసే ఈ పనిలో పాస్టర్స్ వారు కూడా ఈ అవగాహనా సదస్సు నిర్వహించడం ఎంతో హర్షనీయం అనీ అన్నారు.బిషప్ రెవ. డా. యం. టైటస్ నిర్మల్ కుమార్ మరియు యస్. క్రాంతి కుమార్ ఆంధ్రప్రదేశ్ %ఉ% తెలంగాణా రాష్ట్రాల ట్రైనింగ్ కో - ఆర్డినేటర్ లు వ్యసనమలతో పోరాడే వారికి సహాయం చేద్దామా? రండి.దేశ యువతను కాపాడుకుందాం అనే ఆలోచన తో అద్భుతమైన ఒక దిన సెమినార్ మూడు ప్రాముఖ్యమైన అంశముల ద్వారా ట్రైనింగ్ వ్యసనము నుండి కోలుకొనుట, సంపూర్ణ రూపంతరం, శిష్య రికం ద్వారా మార్పు చెందుతారని అన్నారు ,నేటి భారతదేశంలో యవ్వనస్థులు మత్తు పదారర్థములకు బానిసలై 19% యువకులు, 8% మహిళలు విచ్చలవిడిగా మత్తు పదార్థములు, డ్రగ్స్, మద్యం, గంజాయి, గుట్కా సేవిస్తూన్నారని వీటి ద్వారా 60% నుండి 70% వరకు గృహహింసలు, విద్యార్థుల లో సెల్ ఫోన్ లకు బానిసలై అస్లీల దృశ్యాలు చూస్తూ,వారి బంగారు భౌషతును నిర్లక్ష్యం చేస్తూ పాడైపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో పాస్టర్స్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్ (డబ్ల్యూ.యం. ఈ )ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రల డైరెక్టర్,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రల కో - ఆర్డినేటర్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట జిల్లా డి. యం. డబ్ల్యూ. సి. ఉపాధ్యక్షులు, రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు,రెవ. డా. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. పంది మార్కు, పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ ఉటుకూరి రాజు, పాస్టర్ గుంటూరు బాబు రావు,దాదాపు 55 మంది పాస్టర్స్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాకారులు ఏకం కావాలి...!

తెలంగాణ ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీ మాజీ కో చైర్మన్ అంబటి శ్రీనివాస్



ప్రజా గొంతుక ప్రతినిధి : పరకాల అక్టోబర్ 22తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన ఉద్యమం కారులంత ఏకం కావాలని తెలంగాణ ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీ మాజీ కో చైర్మన్ అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.మంగవారం పరకాల అమరదామంలో దామెర రవిందర్ అద్యక్షతన తెలంగాణ ఉద్యమ కారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం దాచిన ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చక పోగా ప్రాజెక్టుల రీడ్ డిజైనింగ్ పేరుతో వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడి కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందంటూ ఆరోపించారు. నిధులు నీళ్లు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం వాటన్నింటినీ విస్మరించి కేవలం కుటుంబ అభివృద్ధి కోసం మాత్రమే పాటుపడిందన్నారు. అలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం కోసం ఉద్యమకారులంతా ఏకమై ప్రజాస్వామ్య యుతంగా ప్రజల కోసం పనిచేస్తుందని నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం గడుస్తున్నప్పటికీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షులుగా ఉండి ఉద్యమకారుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని 250 గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని,పెన్షన్ ఇస్తామని అక్రమ కేసులు ఎత్తివేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.కానీ నేటి వరకు హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నందున ఉద్యమకారులంతా ఏకమై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ఆ సందర్భాన్ని గుర్తు చేస్తూ పరకాల అమరుద్దామని వేదికగా సమావేశం కావడం జరిగిందని తెలియజేశారు. ఈనెల 27వ తేదీన సమావేశమై పూర్తిస్థాయిలో ఉద్యమ కారుల్లో ఆకాంక్ష వేదిక నిర్మాణం చేయడం జరుగుతుందని అందుకు అభ్యుదయకారులు, ప్రజాస్వామికవాదులు, తెలంగాణ ఉద్యమ కారులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు షేక్ జావిద్, దామెర రవీందర్, ఎండి తాజుద్దీన్,బోట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 22: మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,డిఏ, పీఆర్సీలను వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పీఆర్సీ ఇస్తామని చెప్పి సంవత్సర కాలం గడుస్తున్న ప్రభుత్వం స్పందిచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.**

# రేచిన్ రోడ్ రైల్వే స్టేషన్ సమస్యలను దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వివరించిన

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం బెల్లంపల్లి రైల్వే సమస్యల పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సికింద్రాబాద్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మర్యాదపూర్వకంగా కలిసిన

రేచిని రోడ్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పొడిగింపు సింగరేణి రామగిరి ట్రైన్ హాల్టింగ్ సౌకర్యం మౌలిక సదుపాయాల గురించి మాట్లాడారు దక్షిణ మధ్య రైల్వే మేనేజర్ స్థానుకూలంగా స్పందించి అధికారులతో డి ఈ వామన్ మూర్తి , విశాల్ డీజీఎం మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం రవీందర్ రెడ్డి గట్టు మురళీధర్ సాలిగామా బాన్నయ్య పాల్గొన్నారు,

# పాదయాత్రకు అనుమతి కోరిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానుడు ఆధ్వర్యంలో,రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో భద్రాచలంలో జరిగే మాలల మహాపాదయాత్ర ప్రారంభానికి జిల్లాలో నాలుగు రోజులపాటు జరిగే మాలల మహాపాదయాత్రకు సంబంధించిన అనుమతుల కోసం మంగళవారం నాడు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో రోహిత్ రాజ్ ఐ.పి.ఎస్ ను కలిసి అనుమతులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా పాదయాత్ర కమిటీ కన్వీనర్ వాసు మల్ల సుందర్రావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి,జిల్లా పాదయాత్ర కమిటీ బాధ్యులు తోటమల్ల రమణమూర్తి,జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జిల్లా పాదయాత్ర కమిటీ బాధ్యులు ఎడెల్లి గణపతి,పాల్వంచ పట్టణ అధ్యక్షులు,జిల్లా పాదయాత్ర కమిటీ బాధ్యులు ధారా చిరంజీవి,జిల్లా ఉపాధ్యక్షులు పాదయాత్ర కమిటీ బాధ్యులు,పల్లంటి రమేష్ జిల్లా నాయకురాలు పాదయాత్ర కమిటీ బాధ్యులు బోడ దివ్య,జిల్లా నాయకులు పాదయాత్ర కమిటీ బాధ్యతలు పెంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బానోత్ రవి చందర్.

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.**



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.ములుగు అక్టోబర్ 22 : ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా భానోత్ రవిచందర్ ను రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రవి చందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి, ఈ పదవి అప్పజెప్పిన రాష్ట్ర మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి పాటు పడతానని తనపై నమ్మకంతో పదవి అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీకి, మంత్రి సీతక్కకు రుణపడి ఉంటానని, గ్రంథాలయాల అభివృద్ధికి సంబంధించి మేధావుల , విద్యావంతుల సూచనలు, సలహాలు తీసుకుని ముందు కెళ్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క , రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, రాష్ట్ర క్రీడల చైర్మన్ శివారెడ్డి, ములుగు డిసిసి అధ్యక్షులు అశోక్, సీనియర్ జిల్లా నాయకులు రవళి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మల్క రమేష్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, వంగ రవి యాదవ్, చింత నిప్పుల బిక్షపతి, ఓం ప్రకాష్, ఒజ్జల కుమారస్వామి, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కన్నుల పండుగగా స్వామివారి కల్యాణ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంభద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేకంగా అష్టోత్తర నామ పూజలు నిర్వహించారు.ఉదయం నాలుగు గంటలకే అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు.అనంతరం ఆరాధన, సేవాకాలం,నిత్య బలిహరణం,పవిత్ర గోదావరి జలంతో అభిషేకం తదితర నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా జరిపారు.అనంతరం రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని చూసి భక్తులు తిలకించారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలలు ఉద్యమం ఉధృతం చేయాలి



ప్రజా గొంతుక అక్టోబర్ 22 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి ఈరోజుఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన దేవరకొండ నియోజకవర్గం లో దేవరకొండలోని ఐబీ గెస్ట్ హౌస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి హాజరై మాట్లాడుతూ మాలలు అందరూ కలసి ఉండి ఉద్యమ ఉదృతంచేయాలని పిలుపునిచ్చారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వంకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంకు మాలలు హైదరాబాదులోనవంబర్ 24న జరిగే సభకు అందరూ వచ్చి మాల సత్త ఏందో ప్రభుత్వాలకు తెలియపరిచాల్సిన అవసరం ఉంది కాబట్టి మాలలు అందరూ ఇంటికో మనిషిగా ఊరికో బండిగా కదలి రావాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఏర్పాటు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి కలిసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండజిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన మరియు రాష్ట్ర కో చైర్మన్ గాజుల పున్నమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి లింగమయ్య జిల్లా వైస్ చైర్మన్ చింతపల్లి బాలకృష్ణ జిల్లా వైస్ చైర్మన్ అంగరాజుస్వర్ణలత సోషల్ మీడియా కన్వీనర్ నాగటి జోసెఫ్ మాల మహానాడు నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూతం అర్జున్ మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు యేకుల సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు అడ్వకెట్ నూనె సురేష్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నూతన కమిటీలు ఏర్పాటు చేసి నిమక పత్రాలు అందజేసినారు.దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ బోయిని చంద్రమౌళి కో కన్వీనర్ ఏనిక వెంకటేశ్వర్లు దేవరకొండ మండల కన్వీనర్ బత్తుల దినాకర్ కో కన్వీనర్ కోరెక్క చేన్నయ్య పీఏపల్లి మండల కన్వీనర్ మద్దూరి కృష్ణ కో కన్వీనర్ మండల శ్రీనయ్య డిండి మండల కన్వీనర్ కాలే ఆనంద్ కో కన్వీనర్ నూనె ప్రసన్న కుమార్ నేరేడు గుమ్ము మండల కన్వీనర్ మే దే సైదులు మల్లె పెల్లి మండల కన్వీనర్ యానక యాదగిరి కో కన్వీనర్ చలి చీమల పర్వతాలు గారు చింతపల్లి మండల కన్వీనర్ గాదరి జంగయ్య కో కన్వీనర్ బండి కార్తీక్ చందంపేట మండల కన్వీనర్ పెరుమళ్ళ శ్రీను కో కన్వీనర్ గోకమల్ల ఆంజనేయులు నియమించినారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషన్ మరణించినా.. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించాడు..!

## - అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం పట్టణానికి చెందిన ఎలక్ట్రిషియన్.. ఇంటికి వెలుగులు పంచేందుకు ఇంతకాలం పని చేసి అందరి మన్ననలు పొందారు. గుండెపోటుతో సోమవారం ఆయన మృతి చెందగా, తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు. ఆయనే మేర్గ శంకరయ్య. స్వగ్రామం ఓదెలమంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మేర్గ శంకరయ్య(63), ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ గా పని చేస్తుండే వారు. మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చుని, మృతుని కుటుంబ సభ్యులకు వారి దగ్గరి బంధువు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గ భీష్మాచారి అవగాన కల్పించారు. దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా, భీష్మాచారి ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్ లోని ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా ఆయన నేత్రాలను దానం చేసిన మృతుని భార్య అరుణ, కొడుకులు, కూడళ్లు రాజేంద్రప్రసాద్-సౌజన్య, ప్రవీణ్ కుమార్-రాజేశ్వరి, కూతురు, అల్లుడు ప్రవళిక-మహేందర్ ను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేర్గ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు క్యాతం మల్లేశం మేర్గ సారంగం బైరి వినోద్ తదితరులు అభినందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

# లీగల్ సెల్ అడ్వైజర్గా వద్దిరాజు స్వర్ణలతకు నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు మంగళ పెళ్లి హుస్సేన్



ప్రజా గొంతుక /హైదరాబాద్, అక్టోబర్ 22, మంగళవారం – నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హై కోర్ట్ అడ్వకేట్ వద్దిరాజు స్వర్ణలతను లీగల్ సెల్ అడ్వైజర్గా నియమించి, జాతీయ అధ్యక్షుడు మంగళ పెళ్లి హుస్సేన్ చేతులమీదుగా నియామక పత్రం అందించారు.ఈ సందర్భంగా, మంగళ పెళ్లి హుస్సేన్ మాట్లాడుతూ, స్త్రీలపై జరుగుతున్న హత్యలు, వేధింపులు, సోషల్ మీడియాలో అసభ్యకర వార్తలు, విద్య, కుటుంబ సమస్యలపై స్వర్ణలత సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. అలాగే, ఆమె ఉమెన్ వారియర్స్ ప్రెసిడెంట్గా, అంబేద్కర్ సేన రాష్ట్ర కోకన్వీనర్గా బహుజన సమాజానికి చేసిన సేవలను ప్రశంసించారు.కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాసు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సభ్యురాలు కందికొండ గిరిజ, తెలంగాణ స్టేట్ ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశగాని అశోక్ గౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ కమిటీ సభ్యులు కొమ్ము జయరాజు, సలీం, భరత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని జ్యోతి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక ఆస్పత్రిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.జన్మదన వేడుకల సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ కు మత సామరస్యానికి ప్రతీక గా యేసు క్రీస్తు ఫోటో ఫ్రేమ్ ను అందజేసి లౌకిక వాదాన్ని చాటుకున్నారు.యేసు క్రీస్తు సంపూర్ణ ఆయుర్ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జ్యోతి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పాలనలో శంకుస్థాపనలకు లక్షల కోట్లు "అభివృద్ధి పూర్తిగా శూన్యం"





వరంగల్, అక్టోబర్ 22 (ప్రజా గొంతుక):వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లో గత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కేవలం శంకుస్థాపనలకే పరిమితులయ్యారు. 14వ డివిజన్, ఏనుమాముల బాలాజీ నగర్ లో గత సంవత్సరం 2023 లో 90 లక్షల ప్రభుత్వ వ్యవంతో సిసి రోడ్లకు అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గార్లతో శంకుస్థాపన చేయడం జరిగింది. అయినప్పటికీ కనీసం రోడ్లకు మరమ్మత్తులు కూడా చేయించలేదు. ప్రస్తుతం బాలాజీ నగర్ లో ప్రతీ సిసి రోడ్డు అధ్వానంగా మారాయి. అలాంటి నాయకులు డివిజన్లలో గ్రామాలలో తిరగడం అహిష్టంగా వ్యవహరిస్తున్న ప్రజలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కనీసం సంవత్సరం అవుతుంది. ఇప్పటికైనా.. వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రతీ డివిజన్లలో గ్రామాలలో రోడ్లను పరిశీలించి తగు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ఎస్సీ నియోజకవర్గమైన వర్ధన్నపేట మరియు ఏనుమాముల లో గత ఎమ్మెల్యేలు చేయని పనులు ప్రస్తుత ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చేస్తున్నారని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# బీజేపీ ప్రాథమిక సభ్యత్వ నమోదు..

ఓటర్లను చైతన్య పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించింది

కుల్కచర్ల పట్టణ కేంద్రంలో గత వారం రోజుల నుంచి ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహాన్ ఆధ్వర్యంలో 150 కి పైగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

అభినందించిన పరిగి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మారుతి కిరణ్ భూనేటి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల పట్టణ కేంద్రంలో గత వారం రోజుల నుంచి ఎఐటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జానకిరామ్ చౌహాన్ ఆధ్వర్యంలో 150 కి పైగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినారు. బీజేపీ సభ్యత్వం చేయించడంలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ జానకిరామ్ చౌహాన్ ను పరిగి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మారుతి కిరణ్ భూనేటి అభినందించినారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవ్వడానికి ప్రతి ఒక్కరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని అన్నారు.పరిగి నియోజకవర్గంలోనే కుల్కచర్ల మండల కేంద్రంలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయడంలో కీలక పాత్ర పోషించడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు సూర్యకాంతం,చంద్రలింగం,బీజేపీ ముఖ్య నాయకులు ఉన్నారు.

# దివాకర్ రావు మీది రిటైర్మెంట్ మీ కొడుకును ఎమ్మెల్యే చేయడం కలలాగే మిగులుద్ది

## మీడియా సమావేశంలో మంచిర్యాల కాంగ్రెస్ నేతలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో మంగళవారం మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తన కుమారుడు నడిపెల్లి విజిత్ రావును ఎమ్మెల్యే చేయాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ లు రావుల ఉప్పులయ్యా, వేణు, వైస్ చైర్మన్ సల్ల మహేష్, పీసీసీ ప్రధాన చిట్ల సత్యనారాయణ

మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రజలు దివాకర్ రావును ఓడించినప్పటికి ఆయనలో పరివర్తన రావడం లేదని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ఎమ్మెల్యే కృషి చేస్తుంటే విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. నీకు ఏడూ పదుల వయసు వచ్చింది రాజకీయాలకు స్వస్తి పలికడం మంచిదని హితవు పలికారు. నీ కొడుకు రాజకీయాలకు పనికి రాదని ఏదైనా వ్యాపారం చేయించుకోవాలని సూచించారు. తండ్రి, కొడుకుకు బీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వదని అన్నారు.

## మేమే మంచి మంచిర్యాల తీశాం

ఐబీ చౌరస్తా లోని మంచి మంచిర్యాల

బోర్డును ఎవరు ఎత్తుకుపోలేదని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో భద్రంగా ఉందని చైర్మన్ ఉప్పలయ్య తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం సందర్భంగా బోర్డు దెబ్బతింటుందనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా మున్సిపల్ కార్యాలయం కు తరలించామని చెప్పారు. కమీషనర్ కు సమాచారం లోపం వల్ల తెలియదని చెప్పాడని అన్నారు. ఈవిషయాన్ని కూడా రాద్ధాంతం చేసి రాజకీయం చేయాలని చూడడం శోచనీయమన్నారు.

ఇష్టానుసారంగా విమర్శలు చేసి కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని పేర్కొన్నారు

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు

## చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో పనిచేయాలి: మంత్రి సీతక్క

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 22: జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు ఒక కుటుంబ సభ్యులుగా పనిచేస్తూ, ములుగు

చిన్న జిల్లాను చింత లేని జిల్లాగా తీర్చిదిద్దాలని, వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని, జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్దిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి మంత్రి ములుగు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల ప్రజలతో చర్చించిన అనంతరం అంచనాలను తయారుచేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు వారి పనితనాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు ఉపయోగపడే పనులను చెయ్యాలని సూచించారు. ప్రభుత్వం నుండి విడుదలవుతున్న నిధులను ప్రజలకు ఉపయోగపడే పనులను చేస్తూ సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించిన ప్పుడే ప్రజల సమస్యలు తెలుసుకుంటారని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ పథకం కింద పంట పొలాలకు వెళ్లే దారిలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవడంతో పాటు చెక్ డాముల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు వాటికి ఉపయోగించు కోవాలని, గ్రామాలలో ఈ పథకం కింద కూలీలకు పనులు కల్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు చేపట్టవలసిన పనులపై ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరకు మేడారం గ్రామంలో భక్తులకు ఉపయోగపడేలా శాశ్వత పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి శాఖ అధికారి తన క్రింది స్థాయి సిబ్బందితో నిత్యం సమావేశాలు నిర్వ హిస్తూ అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తోంద న్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్దిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియ జేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా శీఘ్రగతిన మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి. ఓ. చిత్రమిశ్రా లతో కలసి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద 52 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.52 లక్షల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను మంత్రి దనసరి అనసూయ సీతక్క అందజేశారు.ఈ సమావేశం లో ఆర్డీఓ కే సత్య పాల్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ విజయ భాస్కర్, నేషనల్ హై వే, పంచాయితి రాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లుఎస్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీ డి ఓ లు, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న దేశదారు బాటిల్స్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగుండం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ ఎస్సై మరియు సిబ్బంది కలిసి పట్టుకొని అతని వద్దనున్న బ్యాగ్ ను తనిఖీ చేయగా 200 దేశ దార్ బాటిల్స్ ని గుర్తించడం జరిగింది. వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు ఎర్కిచేతల రాజమల్లు పోచం, మహారాష్ట్ర అని మహారాష్ట్ర నుంచి రైలు మార్గం ద్వారా తీసుకోని వచ్చి రామగుండం చుట్టుపక్కల ప్రాంతాల్లో అమ్మడం కోసం తీసుకువచ్చానని తెలుపడం జరిగింది. నిందితున్ని మరియు అతని వద్ద స్వాధీనం చేసుకున్న దేశదార్ బాటిల్స్ ని తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు.



# చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్లను ఆవిష్కరించిన... జిల్లా కలెక్టర్



జనగామ జిల్లా జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2024 గోడ పత్రికను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి కె రాము లచే కలెక్టర్ కార్యాలయం జనగామలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు,జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్, ప్రధాన కార్యదర్శి అనంతొజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీలలో మూడు రోజులపాటు అదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. చెకుముకి ప్రశ్నపత్రాలు కావలిసిన వారు ఆయా మండలాల చెకుముకి కన్వీనర్ లను సంప్రదించాలని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి మాసాన్పల్లి లక్ష్మణ్ జీ, జిల్లా బాధ్యులు కెయల్ మర్రెడ్డి, పిచెట్టి చంద్రశేఖర్ రావు, బండోజు శ్రీనివాస్ చారి,సానికె సత్తయ్య, గుడెల్లి కృష్ణ, కటకం సుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో బుధవారం రోజున ఉదయం 10 గంటలకు మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ బొజ్జ సంధ్యారాణి సహకారంతో దేవలమ్మ నాగవరం గ్రామంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం ముదిరాజ్ భవన్లో రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరుగుతుందని కోఆర్డినేటర్ మేర్గు మంజుల తెలియజేశారు. శిక్షణ కాలం 45 రోజులు ఇవ్వబడునని తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క సదవకాశాన్ని గ్రామంలోని మహిళలు ఉపయోగించుకోవాల్సిందిగా వారు తెలియజేశారు.

# మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ గంజాయి రహిత సమాజాన్ని నిర్మాణం చేద్దాం. సంపూర్ణ ఆరోగ్యంగా ఉందాం. మత్తును వీడి సమాజ శ్రేయస్సుకు పాటుపడదాం.గంజాయి రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థిని ,విద్యార్థుల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని మత్తును వీడి సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆంటీ నార్కో డిఎస్పి ఉపేందర్ సూచించారు. మంగళవారం స్థానిక శ్రీవాణి డిగ్రీ కళాశాలలో గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు నుండి ఆంటీ నాకు బ్యూరో డిఎస్పి ఉపేందర్, సిఐ కృష్ణమూర్తి హాజరై విద్యార్థిని ,విద్యార్థులకు పలు సూచన చేశారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిఎస్పి ఉపేందర్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి గంజాయిని మత్తు పదార్థాలకు బానిసైన యువకులకు విద్యా,ర్థిని విద్యార్థులకు విముక్తి కలిగించేందుకు రాష్ట్రస్థాయిలో అన్ని డిగ్రీ, పీజీ,ఇంటర్ కళాశాలలతో పాటు యువతను చైతన్యం చేసే అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున శ్రీవాణి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉపేందర్ మాట్లాడుతూ, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత విద్యార్థిని ,విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటూ, ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారని, గంజాయి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై తమకు ఈ నెంబర్కు 8712671111, టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత విద్యార్థిని, విద్యార్థులు చదువుకునే సమయంలో దుర్భర జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కి అలవాటు పడిన వ్యక్తి అలవాట్లు అప్పుడే పసిగట్టవచ్చని ఒంటరిగా ఉండడం ఏకాంతంగా గడపడానికి ప్రయత్నం చేయడం తాగిన మత్తులో నేరాలు చేస్తూ కాలక్షేపం చేయడం వంటి లక్షణాలు ఉంటాయని, అంతేకాకుండా బైక్ రైడింగ్ లు ఒకేసారి కోపానికి రావడంకూడా చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల యువత విద్యార్థిని విద్యార్థుల కంటే ఎక్కువగా సిటీ లలో గంజాయి మత్తు పదార్థాల ప్రభావం యువత విద్యార్థిని విద్యార్థులపై పడి తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారని అలాంటి గంజాయి మత్తు పదార్థాలను నియంత్రించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చైతన్యం చేసి గంజాయిని మత్తుపదార్థాలను పూర్తిగా నిర్మూలన చేస్తామని అన్నారు. గంజాయి మత్తుపదార్థాలు సేవించే యువత విద్యార్థిని విద్యార్థులపై పోలీసుల డేగ కన్ను ఉంటుందని ఎవరికైనా సమాచారం చేసిన ఎడల వెంటనే మాకు తెలిపితే విలువైన జీవితాలను కాపాడిన వారం అవుతామని సూచించారు. గంజాయి విక్రయించిన తయారుచేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఉపేందర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణమూర్తి, డాక్టర్ సింధుజ, ఎస్ఐ శ్రావణ్ కుమార్ కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ ,ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్ తదితరులు విద్యార్థిని విద్యార్థులకు గంజాయి మత్తుపదార్థులపై అవగాహన కల్పించారు. అనంతరం గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.

# నవంబర్ 15 నుంచి జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




మంచిర్యాల వరంగల్ జిల్లా 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు మంగళవారం జాతీయ రహదారి 136జి నిర్మాణం పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పై సంబంధిత జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే పెండింగ్ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తిచేయాలని, సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించాలని కలెక్టర్లకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రైతుల ఆర్బిట్రేషన్ ప్రక్రియ ద్వారా భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తున్నామని, ఇప్పటివరకు పూర్తి చేసిన భూములను జాతీయ రహదారుల అథారిటీకు అప్పగించామని, మంచిర్యాల వరంగల్ ఖమ్మం నాలుగు లైన్ల హైవే పెద్దపల్లి జిల్లాలో పనులు నవంబర్ 15 నుంచి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల్కాపూర్ లో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు..

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కాపూర్ దగ్గర యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సుప్రీం కోర్టు ఆదేశాలు, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్, 2023 ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మల్కాపూర్ యందు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను హైదరాబాద్ కు చెందిన యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కేంద్రంలో ఒక ఆపరేషన్ థియేటర్, 50 కుక్కలను ఉంచడానికి అవసరమైన బోన్లు ఏర్పాటు చేశామని, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమం క్రింద గుర్తించిన కుక్కలను, వాటి సంతానం వృద్ధి చెందకుండా ఏరియా వారీగా పట్టుకొని, యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్, 2023 ప్రకారం కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం రోజుల పాటు బర్త్ కంట్రోల్ సెంటర్ యందే ఉంచి, తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన దాదాపు 3500-4000 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పూర్తి అయ్యేవరకు ఈ కార్యక్రమం సుమారు 3 నుండి 4 నెలల వరకు నిర్వహించడం జరుగుతుందని,కేవలం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోనే కాకుండా, చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి కూడా కుక్కలను తీసుకువచ్చి వాటికి కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, వారం తరువాత కుక్కలను పట్టిన ప్రాంతాలలో తిరిగి విడిచిపెట్టడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్ లో

## మొదటి బ్యాచ్... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు తమ పేర్లను అక్టోబర్ 30 లోపు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు-అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని, టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్‌లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ 2022,2023,2024 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.టాస్క్ ద్వారా కనీసం 10 రోజుల సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ అందించడం జరుగుతుందని, ఈశిక్షణలో మీ పేరు నమోదు చేసుకోవాలంటే టాస్క్ కార్యాలయాన్ని పాత ఎంపీడీఓ భవనం సందర్శించి ఇంచార్జి నిశాంత్ ను కలిసి వివరాలు తెలపాలని, అక్టోబర్ 30 లోపు పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల నైపుణ్యానికి తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది , ఇట్టి శిక్షణలో ఇంగ్లీషు, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు దోహదపడుతాయని , శిక్షణ తరువాత ప్లేస్ మెంట్ డ్రైవ్ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9533308928 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఖరీఫ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పూర్వ ప్రాథమిక విద్య పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాలలో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం అదే స్థాయిలో మన జిల్లాలో అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 వయసు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ బోధించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన బోధన పద్ధతులు, తదితర అంశాల పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ శిక్షణ వినియోగించుకొని సూపర్వైజర్లు, యాక్టివ్ టీచర్లు ప్రతినెల నిర్వహించే సమావేశాలలో బోధన పద్ధతులు, పూర్వ ప్రాథమిక విద్య అమలుకు చర్యల పై ఇతర అంగన్ వాడి టీచర్లకు అవగాహన కల్పిస్తారని అన్నారు. మన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుతూ వారికి మంచి పూర్వ ప్రాథమిక విద్య అందే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సామాగ్రి అందజేత

### విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు మరియు పాఠశాలలో ఎలక్ట్రికల్ బెల్ డొనేషన్ చేసిన

### బిజెపి జిల్లా నాయకులు వార్ల ఆంజనేయులు,గణపురం చిన్న వెంకటయ్య గౌడ్






కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పాఠశాలకు వార్ల ఆంజనేయులు,చిన్న వెంకటయ్య గౌడ్ పాఠశాలకు,విద్యార్థులకు సామాగ్రి అందిస్తానని ఆగస్టు 15 రోజున మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ కు వస్తువులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మా పాఠశాలకు సామాగ్రి డొనేషన్ చేసినందుకు ప్రత్యేకంగా ఆంజనేయులు,వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా శంకర్ మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల అభివృద్ధికై తన వంతు ఆర్థిక సాయంగా ముందుకూ వచ్చి మాట ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియడం జరిగింది.విద్య పరిణామాల విషయంలో ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికై గ్రామంలో అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దండు లక్ష్మి హనుమంతు,చీపిరి శ్రీనివాస్,కొండ నర్సింలు, ఆంజనేయులు,నర్సింలు, బొక్కరమేష్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల (జాతర) పోస్టర్ ఆహ్వానపత్రికను ఆవిష్కరించినఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.





జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయనందు త్వరలో జరగబోయే కె.టిదొడ్డిమండలపరిధిలోనిపాగుంట,వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంటలక్ష్మీవెంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాలు (జాతర) పోస్టర్లు ను,ఆహ్వానం పత్రికను గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్,రెడ్డిచేతుల,మీదుగాఆవిష్కరించడం జరిగింది.ముందుగాదేవస్థానఈవోపురేందర్ఎమ్మెల్యేకిశాలువాకప్పి,పూలమాలతోఘనంగా,సత్కరించారు. అనంతరం ఈవో పురేందర్ శ్రీశ్రీశ్రీపాగుంట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల జాతర కార్యక్రమాలనువివరించారు.01-11-2024 శుక్రవారం కళ్యాణ మహోత్సవం, 02-11-2024 శనివారం రథోత్సవం,మహోత్సవం,03-11-2024 ఆదివారం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమాలు ఉంటాయని ఈవో పురేందర్,తెలియజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కృష్ణమోహన్,రెడ్డి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ శ్రీశ్రీపాగుంటలక్ష్మీవెంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాలుఅంగరంగవైభవంగానిర్వహించాలనీ,వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు,ప్రజలకుఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాలసౌకర్యాలనుకల్పించాలనీ,బ్రహ్మోత్సవాలనువిజయవంతంచేయాలనికృష్ణమోహన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో గట్టు మండలమాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీసర్పంచ్,ఆంజనేయులు,నాయకులు, ఆనంద్ గౌడు, సతీష్, నవీన్ రెడ్డి చంద్రశేఖర్,రాముడు, నర్సింహులు,ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించాలి

::సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 22:ములుగు మండలంలోని, కాసిందేవిపేట సిపిఐ పార్టీ గ్రామ కమిటీ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ, ములుగు మండలంలోని రైతాంగమును బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించి ఆదుకోవాలని, ములుగు మండలంలోని 20 గ్రామాలకు సాగు నీరు ఇవ్వాలని, ములుగు మండలంలోని, అంకన్నగూడెం గ్రామం నుండి, ములుగు వరకు అక్టోబర్ మాసంలో వర్షాలు పడనిచో పంటలు పండక ఎండిపోయే పరిస్థితి ఉందని అన్నారు. బొగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించి, 20 గ్రామాలకు సాగు నీరు అందించి, రైతన్నలను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. అలాగే కాసిందేవిపేట గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించాలని, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసినారు. ఈ సమావేశం అనంతరం సిపిఐ పార్టీ గ్రామ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పార్టీ కాసిందేవిపేట గ్రామ కార్యదర్శిగా కట్ల నరేష్, సహాయ కార్యదర్శిగా గుంజే శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా గుంజ రమేష్, పి మొగిలి, మండల సాంబయ్య, మద్రి అశోక్, గుంజే రాజ్ కుమార్, ఉప్పు నరేష్, సేవాలా సంపత్ తదితరులను ఎన్నుకున్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలనిజిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తొ కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణతో 300కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు

# అయోడిన్ లోపాలపై అవగాహన ర్యాలీ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, శరీరంలో కలిగే మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం నరసాపురం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల వారోత్సవాల సందర్భంగా జిల్లా అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు అయోడిన్ లోపాల వల్ల వచ్చే నష్టాలు, రుగ్మతల గురించి వివరించారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాష్ తో పాటుగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

## కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన భోగం లక్ష్మి ఈనెల 18 న తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళింది. తాను తిరిగి వచ్చేవరకు ఇంటి సమీపంలో ఉన్న తన కూతురిని అప్పుడప్పుడు ఇంటి వైపు చూడమని తెలుపగా, తన కూతురు లక్ష్మి ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండడం చూసి తన తల్లికి తెలుపగానే వచ్చి చూసేసరికి తొమ్మిది వేల నగదు, 1100 రూపాయల వెండి వస్తువులు పోయినాయని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు



# వనపర్తి సీఐగా పదవి భాధ్యతలు చేపట్టిన మద్దెల క్రిష్ణ

వనపర్తి జిల్లా ప్రజా గొంతుకమంగళవారం రోజు వనపర్తి సీఐగా మద్దెల క్రిష్ణ పదవిబాధ్యతలుస్వీకరించారుజిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసారు.క్రిష్ణ హైదరాబాద్ లో సిఐడి ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు. వనపర్తి సిఐ గా పనిచేసిన నాగభూషణ్ రావు హైదరాబాదుకు బదిలీపై వెళ్ళారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నీతి నిజాయితీ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని బాధ్యతయుతంగా విధులు నిర్వహించడంతో పాటు ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వర్తించాలని సీఐ కి ఎస్పీ సూచించారు.




# ఘనంగా గోండు గిరిజన వీరుడు కొమురం భీమ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న

## ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్: అక్టోబర్:22

జల్-జంగల్-జమీన్ అని నినదించి ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు గోండు గిరిజన వీరుడు శ్రీ కొమురం భీమ్ జయంతి సందర్భంగా.. ఆ మహనీయునికి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్ టి మోర్చా ఆధ్వర్యంలో ఘన నివాళులు... అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ యన్ రామచందర్ ,ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి కొల్లి మాధవి ,ఎస్టీమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ తదితరులు పాల్గొన్నారు







# గ్రామస్తులు కోరిక మేరకు 36 ఫిట్లతో రోడ్డు నిర్మాణం...

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండలం కేంద్రంలో మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్లే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం కోసం ముందుకు పోవడం జరుగుతుందని రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లకు మరియు సంబంధిత శాఖ అధికారులతో, కాంగ్రెస్ పార్టీ నాయకులతో, గ్రామస్తులతో కలిసి పర్యవేక్షించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుమాట్లాడుతూ,,ఓదెల గ్రామస్తుల సహకారంతోని ఆలోచన విధానంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగలానే ఆకాంక్షతోని గ్రామంలో పెద్దలందరు కూడా ముందుకు రావడం చాలా సంతోషం నియోజకవర్గ శాసనసభ్యుడిగా స్వాగతిస్తున్న రోడ్డు వైడానింగ్ చేసి బి.టి.రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం గ్రామస్తులు కోరిక మేరకు 36 ఫిట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అలాగే 3 నుండి 4 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే గ్రామ ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుపతి, ఎంపీవో, కార్యదర్శి మరియు కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్, చీకట్ల మొండయ్య, మరియు ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా సొంటె శ్రీనివాస్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలంలోని కాకునూరు గ్రామానికి చెందిన సొంటె శ్రీనివాస్‌ను బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ నియామకం సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్రహం లింకన్, జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కాటేపాక రమేష్ వంటి ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సోంటె శ్రీనివాస్ కొత్తగా బీఎస్పీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు, ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, షాద్ నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలకు తన నియామకానికి కారణమని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి. లింగం, గుండేటి నర్సింలు, మణుగూరు రాంప్రసాద్ గౌడ్, గాదిపాక ఆశీర్వాదం, తుప్పరి కుమార్, ఎర్రోళ్ల కృష్ణ, దోమ హరికుమార్, శివగల ఆంజనేయులు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# శేర్ పల్లి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



అదనపు గదుల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలంటూ ఆదేశించిన ఎమ్మెల్యే యువత అనుకుంటే ఏదైనా సాధ్యమవుతుంది

దాతల సహకారం ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది శ్రీరంగాపురం మండలం శేరుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పేర్కొన్నారు గ్రామస్తుడు అయినటువంటి నాగరాజు తన సొంత నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారుఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ రకరకాల పూల వర్షాన్ని కురిపించి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పాఠశాలలో సరైన గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే అత్యవసరంగా రెండు గదులను వెంటనే నిర్మించాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు తాను చేస్తానని గ్రామస్తులు సూచించారువిద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్కు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి మూడవ తరగతి నుంచి డిగ్రీ వరకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఈ ఎడ్యుకేషనల్ హబ్బులు ఉపయోగపడతాయని ఆయన వివరించారుమహిళా సంఘాల బలోపేతం కోసం ఇప్పటికే అన్ని రకాల చర్యలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు దుస్తుల తయారీ ఆర్టీసీ బస్సులు కొనుగోలు మహిళా సంఘాల భాగస్వామ్యం లాంటి అనేక చర్యలు చేపట్టి తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధని డీజిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామస్తులకు సైతం తాగునీటి శుద్ధ జలాన్ని అందించేందుకు సహకరిస్తానని ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు యువకులు ముందుకు వచ్చి గ్రామంలో మూకుమ్మడి శ్రమదాన కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దాంతో గ్రామానికి అత్యుత్తమ పురస్కారాలు చేత లభిస్తాయని ఆయన యువకులకు సూచించారు కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ఎప్పుడు కూడా మరువకూడదని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన మన చిరునామా జన్మనిచ్చిన గ్రామమే అవుతుందని గ్రామానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించేలా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు ఉండాలని తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భారతి, ఎంపీడీవో రవి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీహరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# క్రీడామైదానాన్నిపరిశీలించినఅధికారులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

త్వరలోజరగబోయముఖ్యమంత్రికప్పుమండలస్థాయిటోర్నమెంట్ కు సంబంధించిక్రీడామైదానాన్నిపరిశీలిస్తున్నఅయిజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న మరియు తహసిల్దార్.జ్యోతి,ఎంపీడీవో వెంకటయ్య మండల విద్యాశాఖ అధికారిరాములుదయాల్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బషీర్ ఫిజికల్ డైరెక్టర్, సతీష్ ఫిజికల్,డైరెక్టర్,సుబ్బన్న పి ఈ టి రఘు పి ఈ టి క్రీడా మైదానాలను పరిశీలించిన వారిలో ఉన్నారు.



# హలో మాల! చలో నాగర్ కర్నూల్.

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 22:-

చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో మంగళవారం హలో మాల చలో నాగర్ కర్నూల్ ఈనెల 27న ఆదివారం బహిరంగ సభ సంబంధించిన వాల్ పోస్టర్లు

బేక్కం పెద్ద బిల్కులో మాల మహానాడు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.అనంతరం మాల కులం పై తప్పుడు ప్రచారం,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయమని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపాల్, వెంకటస్వామి, నరసింహ, రవి, శరత్, లోకేష్, సత్యనారాయణ, మూర్తి, రాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను. నివారించే చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్ 22.24.జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని జాతీయ రహదారులు నేం.44, 161 ల పై జరుగుతున్న ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టేక్రియాల్, పొదుర్తి, భిక్నూర్ గ్రామాల వద్ద ప్రమాదాల సూచికలు ఏర్పాటుచేయాలని, స్టిక్కర్లు అంటించాలని తెలిపారు.అదేవిధంగా జంక్షన్ ల వద్ద లైటింగ్ ఏర్పాటుచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అనధికారికంగా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తే ఫైన్ విధించాలని సూచించారు. మండల స్థాయిల్లో పాఠశాల విద్యార్థులతో రోడ్డు భద్రత లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్లు బావణాల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలు నివేదికలు సమర్పించాలని తెలిపారు. అవసరమైన బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో జీబ్రా సూచికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను అన్ని శాఖల సహకారంతో అరికట్టాలని తెలిపారు. బ్లడ్ బ్యాంకులో అవసరమైన రక్తం అందుబాటులో ఉంచాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన స్టాప్ లో ఆర్టీసీ బస్సులను నిలిపే విధంగా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, రోడ్లు భవనాలు శాఖ ఈఈ రఘు శంకర్, డిఎస్పీ నాగేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

బచ్చు రాము,వనపర్తి పట్టణ అధ్యక్షుడు..

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక 9 నెలల మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని సోమవారం నుండి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. మంగళవారం వనపర్తి పట్టణ అధ్యక్షుడు వారి దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించి వారిని ఆదుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను ఆయన కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. త్వరగా పరిష్కరించని యెడల మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కమిషనర్ స్పందిస్తూ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.




# దుమ్ముగూడెం తహసిల్దార్ ను సన్మానించిన పోదెం వీరయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన రహదారి పైన మరియు ఆంధ్ర ప్రాంతాలైనటువంటి కన్నాయిగూడెం, సీతంపేట, చింతలగూడెం తదితర ప్రాంతాల్లోని ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని తానే తన సొంత ఖర్చుతో దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారి అయిన మామిడి అశోక్ కుమార్ వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజల మన్ననలను పొందారు. కావున వారి గొప్ప మనసుకి భద్రాచలంలోని ఫారెస్ట్ డెవలప్మెంట్ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య వారి క్యాంపు కార్యాలయంలో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యాక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్ గారు,టీపీసీసీ మెంబెర్ నల్లపు దుర్గా ప్రసాద్ గారు,దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచినేని వినీల్ గారు,చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి,వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,వాజేడు మండల అధ్యక్షులు డెనర్జన్ పాల్గొన్నారు.



# చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




వనపర్తి జిల్లా :ప్రజా గొంతుకవనపర్తి జిల్లా కేంద్రంలోని మంగళవారం 22వ తేది అక్టోబర్ 2024 నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, నాగవరం నందు వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా వి. రజని కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వనపర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో చట్టం 2012 నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, ఈ చట్టం ద్వారా నేరం రుజువైతే గరిష్టంగా కఠిన కారాగార శిక్ష పది సంవత్సరాలు మరియు జరిమానా కూడా ఉంటుంది అన్నారు, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి నేరం రుజువైతే ఒక లక్ష జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష అన్నారు. దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉండే విధంగా నల్సా టోల్ ఫ్రీ నెంబర్. 15100 ఉపయోగించుకోవాలని తెలిపారు అదేవిధంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ అంటే ఆన్లైన్ ద్వారా ( మొబైల్లో ) ఏ విధమైన పనులు చేయకూడదు అని, ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగితే వాటిని టోల్ ఫ్రీ నెంబర్ 1930 ద్వారా నమోదు చేసుకోవొచ్చు అన్నారు.ఈకార్యక్రమంలోకళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ హాలీమా బేగం సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

వనపర్తి జిల్లా: ప్రజా గొంతుకవనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ ఆదిశేషు 2023, సంవత్సరంలో 2, 3, 7, 10 వార్డులలో పెయింటింగ్ పనులు కాంట్రాక్టర్ చేయడంతో ఒక్కొక్క బిల్లు 83,930 వేల రూపాయలు అలాంటి మూడు బిల్లులు ఉండడంతో కాంట్రాక్టర్లు బిల్లుల కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో 25 వేల రూపాయలు మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ 20 వేలకు ఒప్పుకొవడం జరిగింది. 20 వేల రూపాయలు కమిషనర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి బి, కృష్ణ గౌడ్ సిబ్బందితో పట్టుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు హైదరాబాదులో ఇంటిని కూడా సోదాలు ఏసీబీ అధికారులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఆదిశేషులను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఏసీబీ అధికారి డిఎస్పి కృష్ణా గౌడ్ తెలిపారు



# భూ సేకరణ చట్ట ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం కి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జాంగిర్ పాల్గొని మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను మార్చాలని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గంగాదేవి సైదులు మండల కమిటీ సభ్యులు తడక మోహన్ బొజ్జ బాలయ్య చింతల సుదర్శన్ కొండ శ్రీశైలం పుట్ట శ్రీను మీసాల శ్రీను పల్లి శివ ఆదిమూల నందీశ్వర్ జి సాకిత్ ఆర్ పద్మ చిన్నబోయిన వెంకటేశం బోయ యాదయ్య తదితరులు హాజరైనారు




# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వోత్తుల ర్యాలీ

పోలీస్ సేవ సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం ఏ సందర్భంలోనైనా ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమే.

ప్రజా గొంతుక/ మహబూబాబాద్ అక్టోబర్/ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ %శ్రీూ% గారి అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వోత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారు మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి గారు తెలియజేసారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరుపతి రావు, సి.ఐ లు, ఆర్.ఐ లు, యస్.ఐ లు, ఆర్.యస్.ఐ లు మరియు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# గ్రామంలో ఇంటి పన్ను కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్, ఇంటి నిర్మాణ పనులపై సమీక్ష...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల మండల పరిషత్ కార్యాలయం లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మంగళవారం మండలం లోని పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్, వివిధ గ్రామాల కరోబార్ లు మరియు మంచినీటి సహాయకులు అందరితో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగిందనిప్రతి రోజు ఇంటింటికి ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయుట గురించి, గ్రామంలోని సిగ్రిగేషన్ షెడ్ యూజింగ్, కంపోస్ట్ తయారీ, గ్రామంలో ప్లాస్టిక్ కలెక్షన్ చేయుట, గ్రామంలో ఇంటి పన్ను కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్, ఇంటి నిర్మాణ అనుమతులపై, మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం, గ్రామీణ మంచినీటి సరఫరా పై సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుపతి,మండల పంచాయతీ అధికారి షబ్బీర్ పాషా ,మరియు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఏఈ లు పాల్గొన్నారు.


